ప్రజాశక్తి

గురువారం 6 జూన్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మూడో స్థానంలో నోటా



- స్వతంత్రుల కంటే ఎక్కువ ఓట్లు
- కూటమి, వైసిపి అభ్యర్థుల తరువాత స్థానం దానిదే
- పలువురికి డిపాజిట్లు గల్లంతు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని చోడవరం, మాడుగుల, నర్సీపట్నం, పాయకరావుపేట, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల నుంచి గెలిచిన ఆరుగురు కూటమి (టిడిపి, జనసేన) అభ్యర్థులు, ఓటమి పాలైన వైసిపి అభ్యర్థుల మినహా ఇతర అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు నాలుగు, జనసేన అభ్యర్థులు రెండు చోట్ల విజయం సాధించారు. వైసిపి ఆరు స్థానాల్లోనూ ఓటమి చవిచూసింది. ఆరు అసెంబ్లీ నియోజవర్గాల నుంచి పోటీచేసిన 54 మందిలో కూటమి, వైసిపి అభ్యర్థులు 12 మంది మినహా మిగిలిన 42 మందికీ నోటా కంటే తక్కువ ఓట్లు నమోదయ్యాయి. మంగళవారం జరిగిన లెక్కింపులో అభ్యర్థులకు వచ్చిన ఓట్లను పరిశీలిస్తే 42 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు, అనకాపల్లి లోక్‌సభ నుంచి పోటీ చేసిన 15 మందిలో బిజెపి, వైసిపి అభ్యర్థులకు తప్ప మిగిలిన 13 మందికి డిపాజిట్ గల్లంతైనట్లు ఎన్నికల విభాగ అధికారులు గుర్తించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ సందర్భంగా రిటర్నింగ్ అధికారి వద్ద ఎన్నికల సంఘం నిర్ణయించిన రుసుము డిపాజిట్ చేయాల్సివుంది.

ఈ రుసుము తిరిగి పొందాలంటే చెల్లిన ఓట్లలో ఆరోవంతుకుపైగా పోటీచేసిన అభ్యర్థికి రావాల్సివుంది. డిపాజిట్ గల్లంతైన రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు నామినేషన్ సమయంలో చేసిన డిపాజిట్ సొమ్ము తిరిగి రాదు. డిపాజిట్ గల్లంతైన ఎంపీ అభ్యర్థుల్లో పాలక శ్రీరామమూర్తి, వేగి వెంకటేష్, నమ్మి అప్పలరాజు, ఆడారి శరత్‌చంద్ర, వడ్లమూర్తి క్రిష్ణస్వరూప్, కర్రి విజయలక్ష్మి, తుమ్మగుంట అప్పలనాయుడు, గార సూర్యారావు, జున్నూరి శ్రీనివాస్, డాక్టర్ తుమ్మపాల హరిశంకర్, పెట్ల నాగేశ్వరరావు, సిద్ధా లోవరాజు, వంకాయల మిగతా 2లో..

విజయవంతంగా ఎన్నికల విధులు

అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపిన కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో విశాఖపట్నం జిల్లా అధికారులు, సిబ్బంది అనిర్వచనీయ పాత్ర పోషించారని, అప్పగించిన బాధ్యతలను అత్యంత అంకితభావంతో నిర్వర్తించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున బుధవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించారని, ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఫలితాల వెల్లడి వరకు ఎన్నో రకాల ప్రక్రియల్లో అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం అయ్యారని, అవిశ్రాంతంగా పని చేశారని అన్నారు. మంగళవారం ఓట్లు లెక్కింపు ప్రక్రియలో ఉదయం నుంచే అందరూ తమ విధులను అంకితభావంతో నిర్వర్తించి నిర్ణీత సమయానికి ఫలితాలను వెల్లడించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. విశాఖ పార్లమెంట్, జిల్లా పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, వారి పరిధిలోని సిబ్బంది మంచి పనితీరు కనబరిచారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను, ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారని కితాబిచ్చారు. నివేదికల తయారీలో కింది స్థాయి సిబ్బంది కూడా ఉత్సాహంగా పని చేశారని, అలాగే ఫలితాల వెల్లడి రోజున మీడియా సెంటర్ ద్వారా సంబంధిత అధికారులు, సిబ్బంది విస్తృత సేవలందించారని, మీడియాకు అవసరమైన సమాచారం, రిపోర్టులు నిర్ణీత సమయంలో అందజేశారని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించిందని చెబుతూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్రతువుకు అన్ని విధాలుగా సహకరించిన రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు, వెనకుండి నడిపించిన ఎన్నికల పరిశీలకులకు, ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందజేసిన జిల్లా రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఓటర్లు అత్యంత ఉత్సాహం ప్రదర్శించి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

వార్త 4లో..

నీట్‌లో గిరి విద్యార్థులు మెరిసెన్..!

వార్త 3లో..

ఉరుములతో భారీ వర్షం

వార్త 8లో..

కూటమి అభ్యర్థులకు

భారీ మెజారిటీలు

పలుచోట్ల ఇదే చర్చ !

శ్రీభరత్

పల్లా శ్రీనివాసరావు

గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ నెల 4న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో విశాఖ కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీలను సొంతం చేసుకున్నారు. మునుపెన్నడూ ఎవ్వరికీ రాని ఆధిక్యాలతో వారు గెలుపొందటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. టిడిపి, జనసేన, బిజెపి శిబిరాల్లోనూ, నగరంలోనూ పలువురి సంభాషణలు చూస్తే 'ఇంతటి ఘన విజయం, ఆశ్చర్యకర ఓటింగ్ గతంలో ఎన్నడూ చూడలేదు' అన్న మాటే వినిపిస్తోంది. మరో వైపు వైసిపి నేతలు, ఆ పార్టీ అభిమానులు అంతా 'ఇలా జరిగిందేమిటి?' అంటూ తలలు పట్టుకోవడం కనిపించింది. ఏదిఏమైనా ఈ ఎన్నికల ఫలితాలు కొంతమందిని అబ్బురపరిస్తే ఇంకొన్ని తరగతులను నివ్వెరపరిచాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

భారీ మెజారిటీలు దక్కించుకున్న నాయకులు

విశాఖ పార్లమెంట్‌కు కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన శ్రీభరత్ ముతుకుమిల్లి (టిడిపి) ఏకంగా 9,07,467 ఓట్లను సాధించి 5,04,247 మెజారిటీని వైసిపి అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిపై చేజిక్కించుకున్నారు. రాష్ట్రంలోనే గెలిచిన ఎంపీల్లోకెల్లా ఇది అత్యంత అధికం. ఎమ్మెల్యే అభ్యర్థుల మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మూడో స్థానంలో నోటా

రామచంద్రరావు వున్నారు.

నోటా విషయానికొస్తే..

అనకాపల్లి లోక్‌సభ, ఆరు అసెంబ్లీ నియోజవర్గాల్లో నోటాకు వచ్చిన ఓట్లు మూడో స్థానంలో వుండడం గమనార్హం. అనకాపల్లి లోక్‌సభ బరిలోవున్న బిజెపి, వైసిపి అభ్యర్థులు సిఎం రమేష్‌కు 58.66 శాతం, బూడి ముత్యాలనాయుడుకు 35.84 శాతం ఓట్లు వచ్చాయి. మిగిలిన 13 మంది కంటే ఎక్కువ ఓట్లు (1.98 శాతం) నోటాకు నమోదయ్యాయి. మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన 9 మందిలో టిడిపి, వైసిపి అభ్యర్థులు బండారు సత్యనారాయణమూర్తికి 55.6 శాతం, ఈర్లె అనురాధకు 38.64 శాతం ఓట్లు లభించగా మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు నోటా (2.46 శాతం) కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. అనకాపల్లిలో పోటీచేసిన 12 మందిలో జనసేన, వైసిపి అభ్యర్థులు కొణతాల రామకృష్ణకు 66.63 శాతం, మలసాల భరత్‌కుమార్‌కు 28.57 శాతం ఓట్లు రాగా మిగిలిన 10 మంది కంటే నోటాకు (1.07 శాతం) ఎక్కువ ఓట్లు నమోదయ్యాయి. యలమంచిలిలో పోటీచేసిన 10 మందిలో జనసేన, వైసిపి అభ్యర్థులు సుందరపు విజయకుమార్‌కు 61 శాతం, యువి.రమణమూర్తిరాజుకు 33.71 శాతం ఓట్లు లభించాయి. ఎనిమిది మంది కంటే నోటాకు (1.34 శాతం) ఎక్కువ ఓట్లు వచ్చాయి. నర్సీపట్నంలో 8 మంది పోటీచేశారు. వీరిలో టిడిపి, వైసిపి అభ్యర్థులు సిహెచ్.అయ్యన్నపాత్రుడుకు 54.6 శాతం, పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు 41.11 శాతం ఓట్లు లభించగా, మిగిలిన ఆరుగురు కంటే నోటాకు (2.09 శాతం) ఎక్కువ వచ్చాయి. పాయకరావుపేటలో 9 మంది అభ్యర్థుల్లో టిడిపి, వైసిపి అభ్యర్థులు వంగలపూడి అనితకు 57.86 శాతం, కంబాల జోగులుకు 36.78 శాతం ఓట్లు రాగా మిగిలిన ఏడుగురు అభ్యర్థులకు నోటాకు వచ్చిన (1.98 శాతం) ఓట్లు కంటే తక్కువ నమోదయ్యాయి. చోడవరంలో పోటీచేసిన ఆరుగురిలో టిడిపి, వైసిపి అభ్యర్థులు కెఎస్ఎన్ఎస్.రాజుకు 59.03 శాతం, కరణం ధర్మశ్రీకి 36.32 శాతం ఓట్లు నమోదుకాగా మిగిలిన నలుగురు కంటే నోటాకు (2.07 శాతం) ఎక్కువ ఓట్లు పడ్డాయి.

భారీ మెజారిటీలు

విషయానికొస్తే గంటా శ్రీనివాసరావు టిడిపి నుంచి ఆలస్యంగా భీమిలి బరిలోకి దిగినప్పటికీ ముత్తంశెట్టి శ్రీనివాస్‌పై 92,401 మెజారిటీ కైవసం చేసుకున్నారు. గాజువాక నుంచి కూటమి అభ్యర్థిగా పోటీచేసిన పల్లా శ్రీనివాసరావు (టిడిపి).. గుడివాడ అమర్‌నాథ్ (వైసిపి)పై 95,235 మెజారిటీతో గెలుపొందారు. ఎమ్మెల్యేల కేటగిరీలో ఇదే అత్యధికం.

మరిచిపోలేని విజయం

- టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమి విజయం మరిచిపోలేనిదని టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. వైసిపి నాయకులకు ఏం జరిగిందో అర్థంకాక ఏడుపు ముఖం పెట్టుకున్నారన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనను వ్యతిరేకిస్తూ కూటమికి ప్రజలు భారీ మెజారిటీ ఇచ్చారన్నారు. ఎప్పుడూ బటన్ నొక్కడం తప్ప ఏం చేశారో జగన్ చెప్పలేదని, ప్రజలను నానా ఇబ్బందులు పెట్టారని తెలిపారు. వైసిపి పాలనలో ఉత్తరాంధ్ర వెనుకబడిందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చిన సొమ్ములను కూడా వాడేశారని ఆవేదన వెలిబుచ్చారు. అందుకే ప్రజలు ఇవిఎం మిషన్స్‌లో టిడిపికి ఇన్ని ఓట్లు ఇచ్చారన్నారు. చంద్రబాబు విశాఖకు ఐటి కంపెనీలు తేస్తే వాటిని జగన్ తరిమేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, పార్టీ నాయకులు అక్కిరెడ్డి జగదీష్, పొడుగు కుమార్ పాల్గొన్నారు.

టిడిపి లీగల్ సెల్ హర్షం

టిడిపి, జనసేన, బిజెపి కూటమి సాధించిన అనూహ్య విజయం పట్ల టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం హర్షం వ్యక్తం చేస్తూ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు బత్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. టిడిపి పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి పతివాడ గిరిధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌సి.రమణ, రాష్ట్ర కార్యదర్శి సతీష్, శోభన్ బాబు, ధర్నాల దుర్గాప్రసాద్, సుమన్, బాలాజీ, సనపల రమేష్ కుమార్, రాజారావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, జనసేనకు చెందిన సతీష్, బాలకృష్ణ, శ్రీధర్, మణికంఠ, బిజెపికి చెందిన కిషోర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నగర సుందరీకరణలో భాగంగా జగదాంబ జంక్షన్ సమీపంలో నిర్మిస్తున్న క్లాక్ టవర్ నిర్మాణ పనులను జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ బుధవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో కూడళ్ల అభివృద్ధిలో భాగంగా జగదాంబ జంక్షన్‌లో ఆకర్షణీయమైన క్లాక్ టవర్ నిర్మాణం చేపట్టామని, పనులు దాదాపు పూర్తయ్యాయని, ఆకర్షణీయమైన రంగులు వేసి అందంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. జగదాంబ జంక్షన్ రోడ్డు సెంటర్ మీడియన్‌లో ఎత్తుపల్లాలు లేకుండా చూడాలన్నారు. ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటి నిర్వహణ పనులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీరు వినయ్ కుమార్‌ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం జగదాంబ జంక్షన్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. లేపాక్షి జంక్షన్ వద్ద వాహనాల రాకపోకలకు ఎటువంటి ఆటంకమూ కలగకుండా సర్కిల్ నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు కొత్త రోడ్డు జంక్షన్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని పర్యవేక్షక ఇంజినీరు పివివి.సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ పివిడి.ప్రసాద్‌రావు, డిడిహెచ్ దామోదరావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు సుబ్బారావు, సంతోషి, ఎఎంఒహెచ్ రాజేష్, ఎసిపి ఝాన్సీ, టిపిఒ వినయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ జంక్షన్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-06-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 958.49 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, PIN–530018, CONTACT PERSON, AREA MANAGER, NAGESH-89192-39576

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
E.P. 70/2020 in O.S.958/2018

Between :
Sri Chadaram Srinivasa Rao ...D.Hr/Plaintiff
And :
Koribilli Venkateswara Rao & another ...J.Drs/Defendants

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్థిని తేది. **27-06-2024**న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది. **27-06-2024** ఉదయం గం॥ **10.30** ని॥ల నుండి సా॥ **5.00** గం॥ల మధ్య సమయంలో వేలం వేయుదురు సదరు వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగలవారు పై తేదిన, పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొన వచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

RCC building admeasuring 32.00 Sq.yds bearing D.No.33-14-291/1, Allipuram Ward, Block No.37, Town Survey No.1240, presently Ward No. 28, Allipuram, present Municipal Assessment No.1086188163, Visakhapatnam Greater Municipal Corporation and bounded by: **East:** House of Pachigolla Srirammurthy, **South:** Municipal Cement Road, **West:** Allipuram Main Road, **North:** House of Koribilli Ramakrishna.

DHR Value: Rs. 20,00,000/-
Amin Value Rs. 35,00,000/-
JDR Value: Not furnished

HABEEB SULTAN ALI
B. NARASINGA RAO, P. HYMA,
B. KAVITHA & G. SYAMALA DEVI
Advocates
Visakhapatnam, Cell: **9885355102**

పబ్లికేషన్
మహారాజశ్రీ పార్వతీపురం 2వ అదనపు జిల్లా జడ్జికోర్టు వారి దివ్యసముఖమునకు
I.A.670/2022 in I.A.671/2022 in I.A.672/2022 in O.S.30/2018

బిట్వీన్
మరగానే విజయగౌరి ....పిటిషనరు/వాది.
ఎండ్
భాస్కర అప్పారావు వగైరాలు ....రెస్పాడెంట్లు/ప్రతివాదులు
TO,
R17. భాస్కర రాజారావు తండ్రి లేటు అప్పారావు, వయస్సు 48 సం॥లు, పున్నపురెడ్డివీధి, పెద దెరుగుల వీధి, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా.
R18. భాస్కర యశశ్విని తండ్రి హరికృష్ణ, కేరాఫ్ శారద టీచర్, అపోజిట్ ఆర్.టి.ఒ. ఆఫీసు, బలగ జంక్షన్, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా.
(being minor rept by her mother and natural guardianBhaskara Madavi)
R19. అయినవిల్లి పార్వతీ బర్త వెంకటేశ్వరరావు వయస్సు 55 సం॥లు, ఎ.వి.ఎన్. కాలేజి డౌన్, గన్నేరు వీది, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా

పై నెంబరు దావాలోని యిందలి ప్రతివాదుల పై వాటా కోరే నిమిత్తం దావా దాఖలు చేసి యున్నాను. సదరు దావాలో యిందలి రెస్పాడెంటు నెం. 1 **తేది. 12-11-2019 న** కాలం చేసి యున్నారు. సదరు దావాలో చనిపోయిన 1వ ప్రతివాది యొక్క వారసులను చేర్పించమని ఐ.ఎ.670/2022 ఎల్.ఆర్ పిటిషను ఐ.ఎ.671/2022 ఎబైట్మెంటు పిటిషను మరియు ఐ.ఎ.672/2022 సెక్షన్ '5' పిటిషన్లు దాఖలు చేసియున్నాను. సదరు దావా వాయిదా **తేది.20-06-2024**వ కి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా యీ దినం పై కోర్టులో **ఉదయం 10.30 గం॥**లకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టులో హాజరు కావలెయును లేని యెడల మీ పరోక్షమందు తీర్మాణించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

బై ఆర్డరు
పి. మణికేశ్వర సాయి
వాది తరుపు అడ్వకేట్
బొబ్బిలి

బొబ్బిలి,
తేది: 5.6.2024

IN THE HONOURABLE COURT OF THE IIIrd ADDL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDL METROPOLITAN MAGISTRATE AT ANAKAPALLI
OS No. 191/2024

Between:
Karri Eswara Rao ... Petitioner
And:
Karri Tharun Kumar Reddy and another ... Respondent
SUMMONS TO:
Karri Tharun Kumar Reddy,
Son of Eswara Rao, Hindu
aged 27 years, Door No. 65-6-271,
Mulagada Housing Colony,
Near Gajuwaka Depot,
Gajuwaka, Visakhapatanm,
Pin code No.530026,

Please take notice that above case was filed against you for cancellation of Gift Deed executed by the your father Karri Eswararao in favour of you, and same was posted to **18-06-2024** for your appearance before the above court at **10.30 A.M.,** If you attend personally or through your counsel before this Honourable court otherwise the matter will be heard and decide exparty.

VARADHI PAPA RÃO
Advocate
Main Road, Sri Haripuram
Opp. GVMC Gandhi Market
Malkapuram Post,
Visakhapatnam-11.
Andhra Pradesh
Cell:No.9393111136

Visakhapatnam.
Dt.05-06-2024.

IN THE HONOURABLE COURT OF THE 4th ADDITIONAL DIST CIVIL JUDGE AT SRIKAKULAM
E.P. 130 /2023 IN A.A. No. 670/2021

Between:
M/s Shriram Transport Finance Company Limited, Represented by Recovery Executive & G.P.A. Holder, Vishakapatnam, rept by its DHr Bonu Venkata Ravisankar. ... Decree Holder
And:
Tillangi Prakasa Rao & another ... Judgment Debtors

NOTICE

To,
1) Tillangi Prakasa Rao,
S/o Mukhalingam, Hindu,
Aged 45 years,
Sarubujjili Vill & Md, Presently residing at D.No. 56-2-89,
Pharmacity Colony,
E- Marripalem Vill & Post,
Gajuwaka Mandal,
Vishakapatnam Dist

Please take notice that the petitioner/D.Hr filed above EP against the 1st Jdr U/O 21 R 54 CPC, and the above matter is stands posted to **20-06-2024** for your appearance, and you are to appear on aforesaid date before the Honourable 4th Additional Dist Civil Judge at Srikakulam at about **10.30 A.M** in person or through pleader, otherwise the above matter will decide against you. Hence this Notice.

S.SAIKISHORE
Advocate for DHr
Srikakulam-532001,
Cell: 9493659846

Srikakulam
Dt. 5-6-2024

PUBLIC NOTICE

Our client Sri Kambala Sankara Rao, S/o.Late Sri K.Guruvulu, Residing at D.No.4-88/9, Talarivani palem, Aganampudi Sivaru, Aganampudi post, Gajuwaka Mandalam, Visakha patnam, hereby requesting the public that he has lost his original registered sale deed No.471/2003, dated 13-02-2003, registered in Sabbavaram Sub-Registrar Office, Anakapalli District, while he was travelling in motor cycle from his house situated at D.No.4-88/9, Talarivanipalem, Aganam pudi Sivaru, Aganampudi post, Gajuwaka Mandalam, Visakhapatnam, to Kurmannapalem at about 11a.m., on 01-06-2024.

He has tried best of his level to trace out the above said original registered sale deed, but his endeavours were futile and in result he could not find out the said original registered sale deed till today.

He is hereby requesting the public that if any one finding the above said original registered sale deed, kindly hand over the said original registered sale deed to him to the address mentioned below.

Address of our client:
Sri Kambala Sankara Rao,
S/o.Late Sri K. Guruvulu,
D.No.4-88/9, Talarivanipalem,
Aganampudi Sivaru, Aganampudi post,
Gajuwaka Mandalam, Visakhapatnam

B. MURALI KRISHNA RAJU
ADVOCATE
Plot Nos. 109 and 110, Bhavaninagar,
B.C.Road, Gajuwaka, Visakhapatnam.
Cell No.9393260078,

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 457 / 2023

బిట్వీన్:
బుద్ధ నాగవెంకట సత్యశ్రీ శైలజ . . ప్లెయింటిఫ్
అండ్:
మిరియాల సత్యనారాయణ . . . డిపెండెంట్
టు:
మిరియాల సత్యనారాయణ,
తండ్రి మిరియాల బలరామినాయుడు
వెంకటాపురం గ్రామం, స్కూల్ దగ్గర,
తానాం పోస్టు, మునగపాక మండలం
అనకాపల్లి.

దావా సమను

పై నెంబరు దావాలో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే:25-06-2024**దికి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)
పి.వి.వి.ఎస్.జె.మోహనరావు
అడ్వకేట్, అనకాపల్లి.

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 554/2024 in O.S.No. 451/2023

బిట్వీన్:
బుద్ధ నాగవెంకట సత్యశ్రీ శైలజ . . . పిటీషనర్
అండ్:
మిరియాల సత్యనారాయణ . . . రెస్పాండెంట్
టు: మిరియాల సత్యనారాయణ,
తండ్రి మిరియాల బలరామినాయుడు
వెంకటాపురం గ్రామం, స్కూల్ దగ్గర,
తానాం పోస్టు, మునగపాక మండలం
అనకాపల్లి.

I.A.లో నోటీసు

పై నెంబరు I.A.లో శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే:25-06-2024**దికి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై దావా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)
పి.వి.వి.ఎస్.జె.మోహనరావు
అడ్వకేట్, అనకాపల్లి.

గెలుపు మరింత బాధ్యతను పెంచింది

భీమిలి ఎమ్మెల్యే గంటా

విజయోత్సవంలో మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -భీమునిపట్నం : చారిత్రాత్మక విజయం అందించిన నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలుపుతూనే, ఈ గెలుపు తన బాధ్యతను మరింతగా పెంచిందని చెప్పారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. వైసిపి ప్రభుత్వం పట్ల అన్ని తరగతుల ప్రజల్లో పెద్ద ఎత్తున ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమే ప్రస్తుత ఎన్నికల ఫలితాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్ఎస్‌డిపి అప్పలనరసింహరాజు, గంటా తనయుడు రవి తేజ, పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు డిఎఎస్.రాజు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, గాడు వెంకటప్పుడు, అక్కరమాని వెంకటరావు, జి.ఎర్రునాయుడు, మాజీ ఎంపిపిలు యరబాల కృష్ణవేణి, డి.గోపీబాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. గంటాను ఘనంగా సత్కరించారు.

గంటాకు బి.వి.రామ్ అభినందన

స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్ కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం బి.వి.రామ్ మాట్లాడుతూ, చంద్రబాబు సిఎంగా విశాఖలో ప్రమాణ స్వీకారం చేయాలనేది ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పవూర్ నికుంజ్, పార్టీ నాయకులు శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గంటాను కలిసిన పద్మనాభం నాయకులు

పద్మనాభం : పద్మనాభం మండలంలోని 22 పంచాయతీల టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు అత్యధిక సంఖ్యలో బుధవారం భీమిలి వెళ్లి గంటా శ్రీనివాసరావును కలుసుకున్నారు. బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కె.రమణ, మాజీ అధ్యక్షులు కె.నగేష్‌కుమార్, మాజీ ఎంపిపి గోపిబాబు, లీలావతి, జనసేన మండల అధ్యక్షులు కె.రామస్వామినాయుడు, రమణ, సంతోష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గణబాబును అభినందిస్తున్న టిడిపి శ్రేణులు

గణబాబుకు అభినందనలు

ప్రజాశక్తి -గోపాలపట్నం : విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు క్యాంపు కార్యాలయానికి బుధవారం టిడిపి జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో అభిమానులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తన గెలుపునకు సహకరించిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, టిడిపి కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి వెంకట రమేష్, జిల్లా నాయకులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా

ప్రజాశక్తి -మధురవాడ : ప్రజా తీర్పును శిరసావహిస్తూ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు పద్మావతి తెలిపారు. రాజీనామాను బీసీ వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి పంపినట్లు పేర్కొన్నారు.

మరమ్మతు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని చిప్పాడ దివీస్ సంస్థ ఆధ్వర్యాన సిఎస్ఆర్ నిధులు రూ.12 లక్షల 85 వేల 626తో మండలంలోని టి.నగరపాలెంలో మరమ్మతుకు గురైన పుష్కర ఘాట్ మరమ్మతు పనులకు పంచాయతీ సర్పంచ్ పొట్నూరు చాయాగౌతమి బుధవారం శంకుస్థాపన చేశారు. ఘాట్ విస్తరణ, మెట్ల మార్గం, ప్రహరీ, బట్టలు మార్చుకునేందుకు గదులను మరమ్మతు చేయనున్నట్లు దివీస్ ప్రతినిధులు శ్రీనివాస్, పి.శేఖర్‌బాబు, కనకరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విష్ణుకుమార్‌రాజును కలిసిన శిరీష

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పి.విష్ణుకుమార్‌రాజును స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన వడ్డీ శిరీష మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజల కష్టాలను తీర్చే నాయకులు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలవడం సంతోషకరమన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పుణ్యారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి- అరకు లోయ : సిపిఎం అరకులోయ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యదర్శి కిండంగి రామారావు అధ్యక్షతన చొంపిన పుణ్యారావు తృతీయ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ, పుణ్యారావు గిరిజన ప్రాంత అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి, మౌళిక సదుపాయాలకు అనేక పోరాటాలు చేశారన్నారు.

నీట్‌లో మెరిసెన్

గోపాలరావు

మత్స్యరాజు

గిరిజన విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మధురవాడ : మారికవలస గిరిజన గురుకుల శిక్షణ విద్యార్థులు నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచ్చినట్లు ప్రిన్సిపల్ శివ ప్రసాద్ తెలిపారు. 2024 నీట్ ప్రవేశ పరీక్షకు 28 మంది విద్యార్థులు హాజరవగా 12 మంది అర్హత సాధించారని పేర్కొన్నారు. వీరిలో హుకుంపేట మండలం ఈదుల గరువు గ్రామానికి చెందిన జి.ప్రసాదరావు, జి.లక్ష్మి వ్యవసాయ కూలీల కుమారుడైన జి.గోపాలరావు 482 మార్కులు, 3,686 ఆలిండియా ర్యాంకు (ఎస్‌టి కేటగిరీలో) సాధించినట్లు తెలిపారు. గోపాలరావుకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ వస్తుందని పేర్కొన్నారు. చింతపల్లి మండలం పాతకిన్నెర్ల గ్రామ ఆదిమ గిరిజన తెగకు చెందిన పి.బంగార్రాజు, నీలమ్మ దంపతుల కుమారుడు పి.మత్స్యరాజు 384 మార్కులతో ఆలిండియా ర్యాంకు (ఎస్‌టి కేటగిరీలో) 10,859 సాధించినట్లు వివరించారు. మత్స్యరాజుకు ప్రభుత్వ కళాశాలలో బిడిఎస్ వస్తుందని పేర్కొన్నారు.

శశి విద్యార్థుల ప్రతిభ

ఫణికుమార్

బి.శ్రీవల్లి

కెటిఎస్.శ్రీసాయి

తగరపువలస : నీట్ 2024 ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు సంగివలస శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, కార్యదర్శి మేకా క్రాంతి సుధ బుధవారం తెలిపారు. కెఎండిఎస్ ఫణి.కుమార్ 700 మార్కులు (ఆలిండియా 181వ ర్యాంకు), బి.శ్రీవల్లి 186వ ర్యాంకు, పి అంజలిజాయ్ 1523వ ర్యాంకు, కె షణ్ముఖశ్రీసాయి 3270 ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 600 మార్కులుపైన 22 మంది, 550 పైన 40 మంది, 500 పైన 50 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. వీరందరినీ అభినందించారు.

ఏమరపాటే ఓటమికి కారణం : కెకె.రాజు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : తమ పార్టీ ఏమరపాటే ఈ ఎన్నికల్లో ఓటమికి కారణమని ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు పేర్కొన్నారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా తనకు రాజకీయాలు అంటే చాలా ఆసక్తి అని తెలిపారు. రాజకీయాలపై విశ్లేషించడం, రాజకీయ పత్రికలు చదవడం అంటే చాలా ఇష్టమన్నారు. ఆ ఆసక్తితోనే ప్రజాసేవ చేసేందుకు ఆరేళ్ల క్రితం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. అప్పటినుండి ప్రజలతో మమేకమవుతూ 2019 ఎన్నికల్లో పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందానని గుర్తుచేశారు. అప్పటి నుంచీ ప్రజల మధ్యనే ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గానికి అనేక పెట్టుబడులను తీసుకొచ్చినట్లు చెప్పారు. తన వ్యాపారం, వ్యక్తిగత జీవితం, ఫ్యామిలీ కంటే ప్రజలతోనే ఎక్కువగా మమేకమయ్యానని తెలిపారు. అధికారం కోసం కూటమి నాయకులు అవలంబించిన విధానాలు ఫలించాయన్నారు. 2019 ఎన్నికల్లో 3 పార్టీలకు విడిగా పడిన ఓట్లు ఈ సారి కూటమిగా ఏర్పడటంతో ఆ ఓట్లు అన్ని కూటమి అభ్యర్థికి పడటంలో వారి విజయానికి కారణమైందని అభిప్రాయపడ్డారు. సంక్షేమ ఫలాలు ద్వారా ప్రజలకు మంచి జరిగినా, లబ్ధిదారులకు, తమ పార్టీ నాయకులకు సమన్వయం లేకపోవడం కూడా నష్టం జరిగినట్లు భావిస్తున్నానన్నారు. కూటమి తరుపున గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. గత ఆరేళ్లుగా తాను చేపట్టిన ప్రతి కార్యక్రమంలో వెంట ఉండి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న యూనియన్ ప్రతినిధులు

కూటమి విజేతలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : టిడిపి, జనసేన, బిజెపి రాష్ట్ర అధ్యక్షులతో పాటు సాధారణ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించిన కూటమి ప్రజా ప్రతినిధులకు ఎపి కేబుల్ ఆపరేటర్ల జెఎసి ప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు నారాయణరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కేబుల్ ఆపరేటర్లు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కొత్త ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను ఇది వరకు టిడిపి అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కేబుల్ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని, ఎపి ఫైబర్ నెట్‌లో బాక్సుకు వసూలు చేస్తున్న రూ.59 అద్దెను తీసేయాలని, కేబుల్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిబిఎ యూనియన్ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కోశాధికారి టి.ప్రకాష్, ఉపాధ్యక్షులు కె.బంగారయ్య, వెంకటరమణ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా : వాసుపల్లి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : నిరంతరం ప్రజలతోనే ఉండి నిస్వార్ధంగా సేవలందించినప్పటికీ ఆదరించకపోవడం పట్ల చింతిస్తున్నానని దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. దక్షిణ వైసిపి శ్రేణులతో బుధవారం ఆశీలమెట్ట కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను అందించిన సేవలో ప్రతి అడుగులో అడుగు వేస్తూ నడిపించిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు ఓటములు సహజమని, ఎవరూ అధైర్యపడవద్దని కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపారు. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధితో పాటు, తాను కూడా సహాయం అన్నవారికి సొంత నిధులతో ప్రజల ఇంటికి వెళ్లి సాయం అందించి అండగా నిలిచామన్నారు. అవినీతి లేకుండా ప్రజల ఖాతాల్లోకి కోట్లాది రూపాయలు చేరవేస్తే ఫలితంగా అవ్వ తాతలు, మహిళలు అందించిన ఆశీర్వచనాలు ఏమయ్యాయో అనే సందేహం కలుగుతుందన్నారు. దక్షిణంలో మత్స్యకారుల కోసం, ముస్లిం సోదరులు, ప్రజల కోసం వారంలో మూడు రోజుల ప్రజాదర్బార్లు నిర్వహించి సేవలందించానని తెలిపారు. కుటుంబ సభ్యుల కన్నా ప్రజల కోసం సమయాన్ని ఎక్కువ కేటాయించి, వారికి అందుబాటులో ఉన్నప్పటికీ ఓటమిపాలయ్యామన్నారు. ఇంత దారుణంగా ఫలితాలు వెలువడటం, పార్టీ క్యాడర్‌లో పలు అనుమానాలకు దారి తీశాయన్నారు. ఓడినా, గెలిచినా ప్రజల పక్షాన పనిచేస్తానని చెప్పారు. గెలిచిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు కొండమ్మ తోట పద్మావతి, చెన్నా జానకిరామ్, మసిపోగు మేరీ జోన్స్ రాజు, పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డి రామానంద్, మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'వైసిపి తీరుపై ప్రజల గుణపాఠం'

ప్రజాశక్తి-సీతమ్మధార : వైసిపి ప్రభుత్వం అలంభించిన తీరుపై ప్రజలు తీర్పు ద్వారా తగిన గుణపాఠం చెప్పారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పేర్కొన్నారు. పౌర గ్రంథాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్థులు గెలవడం చాలా సంతోషకరమన్నారు. జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాలు, చేసిన దోపిడీలు కారణంగానే ప్రజలు ఓడించారని చెప్పారు. దోచుకున్న భూములు, ఆస్తులు తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా చర్యలు చేపట్టాలని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ దృష్టిలో పెడతామని తెలిపారు. ప్రజల ఆగ్రహానికి గురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి గుర్తించాలని హితవుపలికారు. రానున్న రోజుల్లో మంచి పరిపాలన అందించేలా చంద్రబాబు కృషి చేస్తారన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు నాగలక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం కేంద్రానికి మద్దతు తెలపాలి

ఆచార్య కెఎస్.చలం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రుల చిరకాల కోరిక రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ సాధించేందుకు కేంద్రానికి మద్దతు తెలుపాలని ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక వ్యవస్థాపకులు, యుపిఎస్‌సి పూర్వ సభ్యులు ఆచార్య కెఎస్ చలం నూతనంగా అధికారంలోకి వచ్చిన పార్టీలకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరక్కుండా కొత్త ప్రభుత్వం ముందు ప్రతిపాదన పెట్టాలని పేర్కొన్నారు. ఇవన్నీ చేసినవారే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన వారు అవుతారని పేర్కొన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాలని కోరారు. రాజకీయాలు అయిపోయాయి కాబట్టి, ఇప్పుడు అభివృద్ధి అజెండాగా తెలుగు గౌరవం ముందుకు రావాలని ఆకాంక్షించారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

మొక్కను నాటుతున్న పోర్టు చైర్మన్ అంగముత్తు తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఎక్కడికక్కడ మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు.

లీగల్ : విశాఖపట్టణం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లాప్రధాన న్యాయమూర్తి గిరిధర్ మాట్లాడుతూ, మొక్కలే మానవాళికి జీవనాధారం అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అతిథి చౌదరి, నిష్కాసక్సేనా, ఎం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : ఎస్‌ఆర్.పురం గ్రామంలో శ్రీ కృష్ణ దుర్గాదేవి గుడి దగ్గరలో అటవీ శాఖ ఆధ్వర్యాన బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కాయితీ ఎర్రిబాబు, అటవీ శాఖ ఎఫ్ఎస్ఒ నారాయణరావు, దూది వెంకట రమణ, గొరపల్లి సోమునాయుడు, గొల్లవిల్లి దివాకర్, పాలిశెట్టి వరహాలు, జిన్నాల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

విఎస్ఈజెడ్‌లో...

ఉక్కునగరం : ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో సీనియర్ అధికారులు, సిబ్బంది సమక్షంలో జరుపుకున్నారు. ఐఆర్ఎస్ఇ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాళ్ళ శ్రీనివాసరావు, జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిని అపరంజి, వివిధ విభాగాల అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పళ్ళ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

విఎస్ఇజెడ్‌లో మొక్క నాటుతున్న శ్రీనివాసరావు తదితరులు

మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యాన అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెవిఎస్.కృష్ణ, ప్రొఫెసర్ కె.వేదవతి, ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్, డాక్టర్ ఎస్‌విజి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ములగాడ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ, దాన్ ఫౌండేషన్, మల్కాపురం కళంజియ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యాన మల్కాపురం ఏడుగుడులు జంక్షన్ కమ్యూనిటీ హాలు ప్రాంతంలో కళంజియ సభ్యులకు హెచ్‌పిసిఎల్ జనరల్ మేనేజర్ భగవాన్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ ప్రతినిధి ఖాళీ, ధాన్ ఫౌండేషన్ వైజాగ్ రీజనల్ కో-ఆర్డినేటర్ శ్రీరామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పిసిఎల్‌లో మొక్కల పంపిణీ...

ఆనందపురం : ఆనందపురం మండలం బొడ్డపాలెం గ్రామం, శ్రమజీవుల కాలనీవాసులు వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యాన పిల్లలు, తల్లిదండ్రులు కలిసి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విసిసి క్లబ్ బాధ్యులు కె.నాగరాణి మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, దేవి, డి.వరలక్ష్మి, మమతాశ్రీ, ధూన్సీ, జస్వంత్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని నడింపల్లి సత్యనారాయణరాజు ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంభూప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఒ హరగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యాన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలో 90 శాతం వరకూ పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ ఛైర్మన్, చీఫ్ విజిలెన్స్ అధికారి, విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వాల్తేరు రైల్వే డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రయాణికులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మంజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : పర్యావరణ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తే కాలుష్యాన్ని నివారించవచ్చునని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఇస్కాఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్య వి.బాలమోహన్ దాస్, ఇస్కాఫ్ అధ్యక్షులు సుకుమారన్, సామాజికవేత్త సన్ మూర్తి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్, ప్రొఫెసర్ మూర్తి, శేఖరమంత్రి ప్రభాకర్ పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలేజీ ఆవరణలో టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు మాట్లాడారు.

మండలంలోని మామిడి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. గ్రామంలో పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ గ్రంధాలయ సహకారంతో పర్యావరణ పరిరక్షణ అంశంపై చిత్రలేఖన పోటీలు, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఇఒ పి అప్పారావు, విశ్రాంత డిఇఓ జానకి రావు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శాస్త్రి, నూకరాజు, గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ పాల్గొన్నారు.

స్థానిక డైట్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యాపకులు పాల్గొన్నారు.

యలమంచిలి : మండల ఉపాధిహామీ సిబ్బందితో కలిసి బుధవారం ఎంపిడిఓ అప్పలనాయుడు మొక్కలు నాటారు. కార్యక్రమం చేపట్టారు. చెరువు గట్లపై సుమారు 750 మొక్కలు నాటినట్లు చెప్పారు. లైన్‌కొత్తూరు ఉపాధి హామీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు : మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి తమ వంతు కృషి చేయాలని అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం పిలుపునిచ్చారు. బుధవారం అయ్యన్న విద్యాసంస్థల క్రీడా మైదానంలో స్కూల్, డిగ్రీ, జూనియర్ కాలేజీల విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు గాడి అప్పారావు, సీమసిరి రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌టిపిసి సింహాద్రిలో...

పరవాడ : పరవాడ ఎన్టీపీసీ సింహాద్రిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఎన్‌టిపిసి సీజీఎం ఎస్‌కె సిన్హా పర్యావరణ ప్రతిజ్ఞ, సందేశాన్ని నిర్వహించారు. 'బాలిక సాధికారత మిషన్' కార్యక్రమంలో ఉద్యోగులు, సహచరులు, దీపాంజలినగర్ టౌన్‌షిప్ నివాసితులు, పిల్లలతో నిర్వహించిన అవగాహన నడక రోజు యొక్క థీమ్‌ను హైలైట్‌గా నిలుస్తారు. ఫొటోగ్రఫీ వీడియో గ్రాఫిక్స్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సిజిఎం ఆర్ ఆర్ పరిదా, జిఎంలు, హెచ్‌డిలు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

మాడుగుల:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ పిఒ రామ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. పర్యావరణ ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అప్పలనాయుడు, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలోని జి.కొత్తపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ వి.భారతి ఆధ్వర్యాన బాలికల స్కూలు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, పెరిగి పోతున్న భూతాపాన్ని నియంత్రణ చేయాలంటే ప్రతి ఒక్కరు మొక్కల నాటి పర్యావరణాన్ని కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

కొత్తకోట:పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి పివి రవివర్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. రావికమతం ఫారెస్ట్ పరిధిలో గుండుబాడు శివారు ఫారెస్ట్ ఏరియాలో సుమారు 50 మొక్కలు నాటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడివాడ ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎ.నూకరాజు, జెడ్.కొత్త పట్నం బీట్ ఫారెస్ట్ గార్డ్ కె.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్‌టిపిసిలో....

నర్సీపట్నం టౌన్:ప్రగతి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ అపార్ట్మెంట్‌లో మొక్కలు నాటారు. ప్రగతి సంస్థ కార్యదర్శి గెద్దం విజయలక్ష్మి మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వికాసవాణి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి రెల్లు జగ్గారావు, శ్రామిక రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి మోపాడ రమణ, జిల్లా ఉత్తమ సంఘ సేవకుడు జి ఎస్‌ఆర్‌వి.సత్యనారాయణ, శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

గొలుగొండ: మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద పిఆర్‌టియూ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఓ సత్యనారాయణ, పిఆర్‌టియూ నేతలు పాల్గొన్నారు. చోద్యం సిప ప్లాంటేషన్‌లో మొక్కలను రేంజర్ సుంకర వెంకటరావు నాటారు.

విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా క్వీన్ మేరీ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 42 రోజుల టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 'కన్న బిడ్డ కంటే భూమాతను మిన్నగా ప్రేమిస్తే మానవ మనుగడ ఉంటుందని' భావమిచ్చేలా చేబోలు సౌమ్యశ్రీ చిత్రీకరణకు ప్రథమ బహుమతి లభించింది. ప్లాస్టిక్, వాహనాల పొగ ద్వారా భూగోళంపై జీవజాలం నశించి పోతుందని అర్థం వచ్చేలా గోడే ఆత్రేయ చిత్రీకరణకు ద్వితీయ బహుమతి, బాలిక నీటి కోసం అలమటిస్తున్నట్లు ఎన్.పూజిత వేసిన చిత్రానికి తృతీయ బహుమతి లభించాయి. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఇన్‌స్ట్రక్టర్ రేజేటి కరుణాకర్, క్వీన్ మేరీ బాలికోన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయులు అనిల్ వ్యవహరించారు.

క్వీన్ మేరీ పాఠశాల చిత్రలేఖన పోటీల్లో బహుమతులు పొందిన చిత్రాలు

కూటమి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి రాష్ట్రంలో, జిల్లాలోనూ ఘన విజయం సాధించడం పట్ల కూటమి శ్రేణులు బుధవారం సంబరాలు జరుపుకున్నాయి. పలు ప్రాంతాల్లో కేక్‌లు కట్ చేశారు.

దేవరాపల్లి : రాష్ట్రంలో కూటమి విజయం సాధించడం పట్ల టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఇంటి వద్ద బుధవారం విజయోత్సవ సంబరాలు చేశారు. మాడుగుల నియోజకవర్గంలో బండారు సత్యనారాయణమూర్తికు అఖండ మెజార్టీ చేకూరడంతో తెలుగు తమ్ముళ్లు కేక్ కటింగ్ చేసి పుష్పగుచ్ఛాలతో ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. మండలంలోని చింతలపూడి, తామరబ్బా పంచాయతీల టిడిపి శ్రేణులు కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషలి పైడిరాజు, శెట్టి మంగరాజు, కొమ్ము శంకర్, శావు గంగులు, కొమ్ము వినోద్, కొమ్ము వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మోదీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

అనకాపల్లి : సార్వత్రిక ఎన్నికలలో కూటమి పార్టీలు అఖండ విజయం సాధించడం, అనకాపల్లిలో కొణతాల రామకృష్ణ, సీఎం రమేష్ అత్యధిక మెజారిటీతో గెలిచిన నేపథ్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కార్యాలయంలో బుధవారం టీడీపీ పార్టీ శ్రేణులు నారా చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అంతకుముందు టీడీపీ నాయకులు ఒకరికొక్కరు స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణ మూర్తి, బిఎస్ఎంకె జోగినాయుడు, కర్రి బాబీ, పోలారపు త్రినాథ్, పచ్చికూర రాము, పల్లెల గంగా భవాని, సేనాపతి స్వరూప, తలారి కాశీ నాయుడు, సందిన సునీల్ కుమార్, ఎంఎస్ఎన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

అనకాపల్లి : కూటమి విజయం పట్ల జీవీఎంసీ 80వ వార్డు, పాత 23వ వార్డులోని గవరపాలెం చినరామస్వామి కోవెల వద్ద జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో టిడిపి 80వ వార్డు ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు, పాలిమేర మణి, కర్రి శివ, కర్రి కృష్ణారావు, పెంటకోట చంద్రరావు, కర్రి హేమంత్, కాండ్రేగుల బుజ్జి, పెంటకోట గణేష్, కర్రి సీతయ్య నాయుడు, కర్రి సేమియా రాము, రాపేటి రాము, దాడి కోటేశ్వరరావు, విల్లూరి సత్తిబాబు, మళ్ల వెంకటేష్, విల్లూరి నర్సింగరావు, అందే హేమంత్, దాడి నూకేశ్వరరావు పాల్గొన్నారు.

బండారును కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మాడుగుల శాసనసభ్యులుగా ఎన్నికైన బండారు సత్యనారాయణమూర్తిని బుధవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, దేవరాపల్లి మండల నాయకులు బుధవారం కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, గుల్లిపల్లి మురళి, బంధం అప్పలరాజు, కొమరా బాబురావు, వంజంగి సూర్యనారాయణ, దీవి శంకరరావు నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహానికి రాజు నివాళి

బుచ్చెయ్యపేట : చోడవరం శాసన సభ్యులుగా విజయం సాధించిన కెఎస్ఎన్ఎస్.రాజు బుధవారం మండలంలోని కోమల్లపూడిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సార్వత్రిక ఎన్నికలల్లో విజయం సాధించడంతో గ్రామానికి వెళ్లి గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఎమ్మెల్యే రాజుకు శాలువా కప్పి సన్మానం చేశారు.

కూటమి విజయంపై హర్షం

మునగపాక : ఎన్‌డిఎ కూటమి విజయం సాధించడం పట్ల జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు మండలంలో కష్టపడి ఎలమంచిలి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీని ఇచ్చి విజయ్ కుమార్ విజయానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మునగపాక గ్రామ శాఖ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు, కోరుకొండ కాశీ, శివ, ఆడారి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : టిడిపి కూటమి గెలుపుపై రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి, సోమవారం మాజీ సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు హర్షం ప్రకటించారు. ఈ మేరకు మండలంలోని పల్లపు సోమవారం గ్రామం నుండి సార్వత్రిక ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుకు ఎక్కువ ఓట్లు రావడంతో బుధవారం కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొంతిని చిరంజీవి, అంది సన్యాసిరావు, కర్రి దుర్గునాయుడు, జెర్రిపోతుల నూకునాయుడు, ఉప్పులూరి అప్పలనాయుడు, మనసాల నానాజీ, మోహన్, గిరిబాబు, ప్రసాదు, కుమార్ పాల్గొన్నారు.

నీట్‌లో జ్యోత్స్న ప్రతిభ

సింగంపల్లి జ్యోత్స్న

ప్రజాశక్తి- విశాఖపట్నం

నీట్-2024 పరీక్షల్లో వేపగుంట ప్రాంతానికి చెందిన సింగంపల్లి జ్యోత్స్న ప్రతిభ కనబర్చింది. మొత్తం 720 మార్కులకు గాను 613 మార్కులతో ఆలిండియా ర్యాంకు 66,102, ఓబిసి కేటగిరిలో 31,060 ర్యాంకు సాధించింది. జ్యోత్స్న తండ్రి సింగంపల్లి రమణ ఆటో డ్రైవరు కాగా, తల్లి మణి గృహిణి. చిన్నతనం నుండి చదువులో ప్రతిభ కనబర్చుతున్న జ్యోత్స్న నీట్-2024లో ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు మణి, రమణ ఆనందం వ్యక్తం చేశారు. జ్యోత్స్నకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

పోలింగ్, కౌంటింగ్‌కు సహకరించిన ప్రజలకు అభినందనలు

ప్రజాశక్తి -అనకాపల్లి

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియాకు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల తేదీలను ప్రకటించినప్పటి నుండి జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్, కౌంటింగ్‌లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం, కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు, మీడియా, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు.

యలమంచిలిలో

'నోటా'కు 2409 ఓట్లు

ప్రజాశక్తి - యలమంచిలి : అసెంబ్లీ ఎన్నికల్లో యలమంచిలి నియోజకవర్గంలో నోటాకు 2,409 ఓట్లు వచ్చాయి. ఇక్కడ జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్, వైసిపి అభ్యర్థి కన్నబాబురాజుల మధ్యే ప్రధాన పోటీ జరిగినప్పటికీ మరో 8 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వారికి వచ్చిన ఓట్లు పరిశీలిస్తే ప్రధాన పోటీదారుల్ని ఒదిలేస్తే అత్యధిక ఓట్లు సాధించి మూడో స్థానంలో నోటా నిలిచింది. విజయం సాధించిన సుందరపు విజయ్‌కుమార్‌కు 1,09,443 ఓట్లు, సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి కన్నబాబురాజుకు 60,487 ఓట్లు వచ్చాయి. వీరు కాకుండా మిగిలిన పోటీదారుల్లో కాంగ్రెస్ అభ్యర్థి తనకాల అనంత రామనరసింగరావుకు 1,822 ఓట్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి లంకా శ్రీనివాసరావుకు 1,414 ఓట్లు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బోజా నాగేశ్వరరావుకు 633 ఓట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బి.అమ్మాజమ్మకు 352 ఓట్లు, నవరంగ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుందరపు అర్జున కుమార్‌కు 1,252 ఓట్లు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి దాడి పూర్ణ చంద్రరావుకు 490 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులు మొల్లేటి రమేష్‌కు 675 ఓట్లు, ప్రగడ అన్నపూర్ణకు 450 ఓట్లు పోలయ్యాయి. నోటాకు మాత్రం 2,409 ఓట్లు పోలవడం విశేషం.

పంచకర్లకు అభినందనల వెల్లువ

పంచకర్ల రమేష్‌బాబును అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- పెందుర్తి

పెందుర్తి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా గెలిచిన పంకర్ల రమేష్‌బాబుకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. నియోజకవర్గ చరిత్రలో ఇంతవరకు ఎవరూ ఇంత మెజార్టీతో గెలవలేదని పలువురు ప్రశంసలు కురిపించారు. గతంలో చేసిన మాదిరిగానే ఈ సారి కూడా పెందుర్తికి మీ సేవలు ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి వార్డులోనూ, గ్రామాల్లోనూ ప్రతి రౌండ్‌కు మెజార్టీ తగ్గకుండా విజయాన్ని అందజేశామని కార్యకర్తలు తెలిపారు.

పంచకర్లకు బలిరెడ్డి అభినందనలు

సబ్బవరం : సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం నుండి కూటమి తరుపున జనసేన అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన పంచకర్ల రమేష్‌బాబుకు జనసేన జిల్లా సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది బలిరెడ్డి అప్పారావు అభినందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమరంలో అహర్నిశలు కష్టపడి, అలుపెరగని పోరాటం చేసి ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన తమ నాయకుడు పంచకర్ల రమేష్ బాబు భారీ మెజార్టీతో గెలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పంచకర్ల గెలుపునకు కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పంచకర్లకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

బలిరెడ్డి అప్పారావు

నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటాను

సుందరపు విజయకుమార్

ప్రజాశక్తి - యలమంచిలి

తనకు కనీవినీ రీతిలో అఖండ విజయం చేకూర్చి అసెంబ్లీకి ఎన్నుకున్నందుకు యలమంచిలి నియోజకవర్గ ప్రజలందరికీ రుణపడి ఉంటానని, వారి రుణం తీర్చుకుంటానని యలమంచిలి ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుందరపు విజయకుమార్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన ధ్రువీకరణ పత్రం ఆర్ఓ నుండి తీసుకుంటున్న ఫోటోను జతచేసి ఈ విషయాన్ని విజయ్‌కుమార్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతగా అందరూ మెచ్చే రీతిలో పనితీరు కనబరుస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే అన్ని గ్రామాల ప్రజల్ని స్వయంగా కలిస్తానని పోస్టులో పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులతో పాటు కష్టించి పనిచేసిన జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

సుందరపు విజయ్‌కుమార్‌కు ఎన్నిక పత్రాన్ని ఇస్తున్న ఆర్ఓ

బుచ్చెయ్యపేట మండలంలో టిడిపి జోరు

9 వేలకుపైగా రాజుకు మెజార్టీ

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట, వడ్డాది

చోడవరం నియోజకవర్గంలోని అత్యంత కీలకమైన బుచ్చెయ్యపేట మండలంలో కూటమి జోరు కనిపించింది. 63 పోలింగ్ కేంద్రాలకు గాను 60 కేంద్రాల్లో టిడిపి, 3 కేంద్రాల్లో వైసిపి అభ్యర్థులు మెజారిటీ సాధించారు. 34 పంచాయతీల్లో 9వేలకు పైగా టిడిపి అభ్యర్థి కెఎస్ఎన్ఎస్.రాజుకు మెజార్టీ వచ్చింది. వడ్డాది పంచాయతీలో అత్యధికంగా 1208 మెజార్టీతో టిడిపి అభ్యర్థి కెఎస్ఎన్ఎస్ రాజు దూసుకుపోయారు. పెదపూడి పంచాయతీ పరిధిలో వైసిపికి -830 ఓట్లు, టిడిపికి -996 ఓట్లు, పిప అగ్రహారంలో వైసీపీ -552, టిడీపీ -689, కరకలో వైసీపీ- 235, టిడిపి- 338, తురకలపూడిలో వైసీపీ -456, టిడిపి -832, సీతయ్యపేటలో వైసిపీ -257, టిడిపీ -577, చింతపాకలో వైసీపీ -271, టీడీపీ -414, గున్నెంపూడిలో వైసీపీ -529, టిడిపి -1180, కొండపాలెంలో వైసీపీ -202, టిడిపి -368, కేపీ అగ్రహారంలో వైసీపీ -316, టిడీపీ -407, కొండెంపూడిలో వైసీపీ -406, టిడిపి -258, కోమళ్లపూడిలో వైసీపీ -325, టిడిపి -544, గంటికొర్లంలో వైసీపీ- 217, టిడిపి -340, పొట్టిదొరపాలెంలో వైసీపీ -450, టిడిపి -956, ఎల్.సింగవరంలో వైసీపీ-182, టిడిపి -231, పి.భీమవరంలో వైసీపీ -283, టీడీపీ -561, ఐతంపూడిలో వైసీపీ -388, టిడిపి -352, పెద మదీనాలో వైసీపీ -563, టిడిపి -887, చిన మదీనాలో వైసీపీ -168, టిడిపి 222, చిట్టయ్యపాలెంలో వైసీపీ- 313, టిడిపి -454, మల్లాంలో వైసీపీ -776, టిడిపి - 812, ఆర్.భీమవరంలో వైసీపీ -414, టిడిపి -782, ఆర్.శివరాంపురంలో వైసీపీ -422, టిడిపి - 533, రాజాంలో వైసీపీ -1029, టిడిపి- 1177, నీలకంఠపురంలో వైసీపీ- 241, టిడీపీ -323, తైపురంలో వైసీపీ -244, టిడిపి -290, కందిపూడిలో వైసీపీ -344, టిడిపి -572, బుచ్చెయ్యపేటలో వైసీపీ-1153, టిడిపి -1585, పోలేపల్లిలో వైసీపీ -243, టిడిపి - 593, దిబ్బిడిలో వైసీపీ -580, టిడిపి -1046, చినఅప్పన్నపాలెంలో వైసీపీ -435, టీడీపీ -461, విజయరామరాజుపేటలో వైసీపీ -594, టిడిపి -1337, మంగళాపురంలో వైసీపీ -499, టిడిపి -674, లోపూడిలో వైసీపీ -646, టిడిపి -1566, వడ్డాదిలో వైసీపీ -1945, టిడిపి- 3153 ఓట్లు పోలయ్యాయి. పలు గ్రామాల్లో టిడిపి అభ్యర్థికి ఏకపక్షంగా ఓట్లు పడ్డాయి.

మలేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కశింకోట : మలేరియా వ్యతిరేక మాసోత్సవంలోభాగంగా మండలంలోని తాళ్ళపాలెం ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన మలేరియాపై అవగాహన ర్యాలీ బుధవారం జరిగింది. దోమ కుట్టి కుడదు- దోమ పుట్టకూడదు అనే నినాదంతో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యు.రమేష్ మాట్లాడుతూ దోమలు ద్వారా మలేరియా వస్తుందని, అందువల్ల దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు ప్రసాద్, శంకర్‌రావు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌ను లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి -కశింకోట : కశింకోట మండలం బయ్యవరం జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కశింకోట పోలీసుల కథనం ప్రకారం... కె.కోటపాడు మండలానికి చెందిన గొంప ముత్యాలు నాయుడు (36), తన స్నేహితుడు శంకర్ కలిసి ద్విచక్ర వాహనంపై యలమంచిలి వెళ్లి తిరిగి వస్తుండగా, అదే మార్గంలో వస్తున్న లారీ వారి వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముత్యాలునాయుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. శంకర్‌కు తీవ్ర గాయాలు కాగా, చికిత్స కోసం అనకాపల్లి ఎన్‌టిఆర్ వైద్యాలయానికి తరలించారు. మృతుడు ముత్యాలునాయుడుకు భార్య లక్ష్మి, కుమారుడు దినేష్ ఉన్నారు. కశింకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు వైసిపి రంగులు వేయడం తగదు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి పట్టణం గవరపాలెం 81వ డివిజన్ పార్కు సెంటర్ వద్ద జీవీఎంసీ ప్రైమరీ ఎలిమెంటరీ స్కూల్‌కు అధికారులు వైసిపి రంగులు వేయడాన్ని టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆయన పాఠశాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చిన్నపిల్లలు చదువుకుంటున్న దేవాలయం లాంటి స్కూలుకు రెండు రోజులు ముందు అధికారులు వైసీపీ నాయకులకు భజన చేస్తూ వైసీపీ రంగులు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే ఈ వైసీపీ రంగులు మార్చాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాదంశెట్టి నీలాబాబు, బొడ్డేడ జోగు నాయుడు, పోలవరపు త్రినాథ్, పిట్ల రాజు, తిప్పాన అప్పారావు, బుద్ధ జోగు నాయుడు, రియాజ్, భానుచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎఆర్ఎస్‌లో ఖరీఫ్ విత్తనోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం ఖరీఫ్ విత్తన ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఆర్ఎస్ పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికె జగన్నాథరావు మాట్లాడుతూ నైరుతి రుతుపవనాలు సాధారణంగా జూన్ నెల మొదటివారంలో ప్రారంభమవుతాయని, ఈ సందర్భంగా రైతులను ఖరీఫ్‌కు సన్నద్ధం చేసేందుకు ఈ విత్తనోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5న నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విత్తనం ప్రాముఖ్యత, అధిక దిగుబడులు సాధించడం, వివిధ పంటల్లో నాణ్యమైన విత్తన ప్రాముఖ్యతను వివరించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన జీవన ఎరువుల ద్వారా ఎరువులు ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని చెప్పారు. ప్రధాన శాస్త్రవేత్త టి శ్రీలత, కీటక శాస్త్రవేత్త డాక్టర్ విశాలాక్షి జీవ నియంత్రణ పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దంత, కంటి పరీక్షలు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు విజయనగరం శ్రీవెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, బీపీ, షుగర్ వ్యాధులకు బుధవారం పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గౌరీపతి మాస్టారు అధ్యక్షతన జరిగిన నెలవారి సమావేశంలో ఈ నెలలో జన్మించిన సుమారు 20 మంది అసోసియేషన్ గౌరవ సభ్యులకు పుట్టినరోజు వేడుకలు జరిపించి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీవీ సుబ్బారావు, కోశాధికారి విల్లూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంబీవీ స్వామి, జాయింట్ సెక్రెటరీ మహేశ్వరరావు, కే వీరభద్రరావు, తమ్మి రాజు మాస్టారు, కే గాయత్రి, 120 మంది సభ్యులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ పాలక మండలి రాజీనామా

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ పాలక మండలి బుధవారం రాజీనామా చేసింది. ఈ మేరకు రాజీనామాను ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి బండారి ప్రసాద్‌కు పాలక మండలి చైర్మన్, సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో రాష్ట్రంలోనూ, అనకాపల్లిలోనూ వైసిపి ఓటమి చెంది, ప్రభుత్వ కాలపరిమితి ముగిసిన సందర్భంగా నైతిక బాధ్యత వహిస్తూ తాము తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు చెప్పారు. 2023 ఆగస్టు 30న నాటి ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహనరెడ్డి, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆశీస్సులతో అమ్మవారి దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేసామని, చరిత్రలో నిలిచిపోయే అమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో పాలుపంచుకొనే అదృష్టం తమకు దక్కిందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ పరంగా అమ్మవారి కొత్త అమావాస్య జాతరలో పాల్గొనలేకపోయామనే వెలితి ఉన్నప్పటికీ తమ హయాంలో దసరా ఉత్సవాలు, ధర్మోత్సవాలు, సంక్రాంతి సంబరాలు లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. తమ కాలపరిమితిలో తమ విధినిర్వహణలో సహకారం అందించిన ఈఓ, సహాయ కమీషనర్ బండారు ప్రసాద్‌కి, అర్చకులకు, ఆలయ సిబ్బందికి, భక్త బృందాల సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజీనామా చేసిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు బుద్ద నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు ఉన్నారు.

రాజీనామా పత్రం అందజేస్తున్న పాలక మండలి సభ్యులు

ఏటీఎం నుంచి రూ.15,27,300 నగదు అపహరణ

అనంతరం మిషన్, ఏసీలు కాల్చివేత

ఏటీఎం కేంద్రాన్ని పరిశీలిస్తున్న పోలీసులు,

నగదు అపహరణ అనంతరం ఏటీఎంను కాల్చివేసిన దృశ్యం

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని దేశపాత్రునిపాలెంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం సెంటర్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి, ఏటిఎం మిషన్‌ను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి రూ.15,27,300 అపహరించుకుపోయారు. అనంతరం ఏటీఎం మిషన్‌ను గ్యాస్ కట్టర్‌తో పూర్తిగా కాల్చివేశారు. ఏటిఎం కేంద్రంలో ఉన్న ఏసీలను కూడా కాల్చివేసి పరారయ్యారు. ఏటీఎం మిషన్ నిర్వాహకుడు పాలకుర్తి శ్రీనివాస్ అప్పారావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో పరవాడ సిఐ బాల సూర్యారావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బాల సూర్యారావు తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -అనకాపల్లి

సార్వత్రిక విద్యా పరిషత్ పరీక్షల కేంద్రాలను బుధవారం ఆర్‌జెడి బి.విజయ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనకాపల్లి జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాల, జివిఎంసి మెయిన్ ఉన్నత పాఠశాల, సబ్బవరం ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఇంగ్లీష్ పరీక్షకు ఎస్ఎస్‌సి 3 సెంటర్లలో మొత్తం 142 మంది విద్యార్థులకుగాను 119 మంది, ఇంటర్మీడియట్ 6 సెంటర్లో మొత్తం 239 విద్యార్థులకుగాను 211 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎమ్.వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

అలరిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

మ్యూజికల్ చైర్ ఆడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-మునగపాక

స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థుల ఆటపాటలతో అలరించారు. బుధవారం ఉపాధ్యాయులు పిల్ల జగదీష్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్‌పై అవగాహన కల్పించారు. ఇంగ్లీష్ గ్రామర్ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం బాల, బాలికలకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎల్వి రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ములగాడ : మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం వ్యర్థ కాగితాలతో పువ్వులను, బొకేలను, ఫేస్‌ఫ్రేమ్‌ను బాలలు తయారు చేశారు. అంతా పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో చివరిగా క్విజ్ పోటీని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి నిర్వహించి, విజేతలను ఎంపిక చేశారు. అనంతరం సీనియర్ గ్రంథాలయాధికారి నాగరాజు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆయనను అంతా ఘనంగా సత్కరించారు. అనంతరం పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి, రచయిత కె.సత్తిరాజు, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

కోటవురట్ల : మానసిక ప్రశాంతతకు ధ్యానం ఎంతో మంచిదని, స్థానిక గ్రంథాలయం అధికారి అప్పలనాయుడు తెలిపారు. వేసవి శిబిరాల్లో భాగంగా విద్యార్థులతో ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు యోగాను చేయాలన్నారు. నీతి కథల పుస్తకాలను చదవాలని సూచించారు.

చీడికాడ : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో పలు పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారిని ఎం ఎస్ఎల్ జోగేశ్వరి మాట్లాడుతూ, విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తున్నామన్నారు.

నక్కపల్లి : మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటరమణ పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. నక్కపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గోవిందేశ్వరావు ఆధ్వర్యంలో పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించారు.

నర్సీపట్నం టౌన్ : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో విద్యార్థులతో దేశభక్తి గీతాలు పాడించారు. రిసోర్స్ పర్సన్ సీహెచ్ భవానీ దేశాలు, ముఖ్య పట్టణాలు చెప్పించారు. హైస్కూల్ విద్యార్థులకు క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకర్ విద్యార్థులకు మెమోరీ పవర్‌తో కూడిన రిక్రియేషన్ ఆడించారు.

గొలుగొండ : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో కొనసాగింది. బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలు పిల్లలకు చాలా ఉపయోగంగా ఉంటున్నాయన్నారు.

శిథిలావస్థలో వంతెన

భయాందోళనలో వాహనదారులు

ప్రజాశక్తి-కొత్తకోట:భీమునిపట్నం - నర్సీపట్నం (బి ఎన్) రోడ్డులో పలు చోట్ల బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరాయి. రాష్ట్ర 38వ రహదారిగా రికార్డుల్లో నమోదైన ఈ రహదారి గత పదేళ్లగా బ్రిడ్జిలతో పాటు రహదారి పూర్తి స్థాయిలో శిథిలస్థాయికి చేరింది. నర్సీపట్నం నుంచి ఇటు ఏజెన్సీ పాడేరు, అటు విశాఖ, విజయనగరం, అనకాపల్లి వంటి ప్రాంతాలకు రోజూ వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు.

రావికమతం మండలం కొత్తకోటకు సమీపంలో గజాలు కట్టు వద్ద బ్రిడ్జిని బ్రిటీష్ కాలంలో నిర్మించారు. అది ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. సుమారు 70 ఏళ్ల కిందట నిర్మించిన బ్రిడ్జి కావడంతో ఎప్పుడు కూలు తుందోనన్న భయం వాహనదారులలో నెలకొంది.

ఇదే విధంగా బిఎన్ రహదారిలో బుచ్చెయ్యపేట మండలం వడ్డాది - విజయ రామరాజుపేట మధ్యలో బ్రిటీష్ కాలంలో నిర్మించిన బ్రిడ్జి గత ఆరు నెలల కిందట కూలి పోయింది. దీంతో, ఇప్పటికే వాహన దారులు రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిఎన్ రోడ్డులో బ్రిడ్జిలకు మరమ్మతు చేపట్టాలని పలు గ్రామాలకు చెందిన వాహనదారులు కోరుతున్నారు.

శిథిలావస్థలో ఉన్న వంతెన

కూటమి నేతల సంబరాలు



నర్సీపట్నంలో అయ్యన్నకు పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న నేతలు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండలంలో కూటమి నేతలు సందడి చేశారు. బుధవారం నాయకుల ఇళ్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను, నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జనసేన పార్టీ నాయకులు సింగంపల్లి శ్రీనివాస్ ఇంటి వద్ద పవన్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యే అనితను కలిసేందుకు పార్టీ క్యాంపు కార్యాలయం నక్కపల్లి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, సత్యనారాయణ, కొడవటిపూడి ఎంపిటిసి ప్రకాశరావు, సుంకర బాబ్జి, మాజీ సర్పంచ్ సత్తిబాబుపాల్గొన్నారు

నక్కపల్లి:పాయకరావుపేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన వంగలపూడి అనితకు శు భాకాంక్షలు తెలిపేందుకు నాయకులు ఎగబడ్డారు. నక్కపల్లి క్రిష్ టౌన్ షిప్ వద్ద ఆమె స్వగృహం వద్ద కోలాహలం కనిపించింది. పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి అనితకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మాడుగుల: స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, అభిమానులను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణను కలిసి అభినందనలు తెలిపారు.ప్రజలిచ్చిన తీర్పుకు వైసిపి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని మారాలన్నారు.మాడుగుల ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గవిరెడ్డి రామానాయుడు తన విజయంలో ప్రధాన పాత్ర పోషించారని, నాయకులు పివిజి కుమార్, పైలా ప్రసాదరావు, రాయపరెడ్డి కృష్ణలు ఎంతగానో శ్రమించారన్నారు.

ఎంపీ సీఎం రమేష్‌కు అభినందనలు

నక్కపల్లి:అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. సింహాచలంలో బుధవారం ఎంపీ సీఎం రమేష్‌ను స్థానిక నాయకులు మీగడ సత్తిబాబు, కర్రి వెంకట సత్యనారాయణ (కెవి), అడ్డూరి నాగభూషణం, రమేష్, సన్యాసిరావు తది తరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చీడికాడ:ఓటుతో ప్రజలు ఇచ్చే తీర్పే అంతిమంగా స్వీకరించాలని, తెలుగుదేశం మహా కూటమికి ఏకపక్షంతో భారీ మెజార్టీతో పట్టం కట్టినందుకు ప్రజలకు

మాడుగులలో బండారుతో నేతలు

బండారును కలిసిన నేతలు

నక్కపల్లిలో అనితను కలిసిన నేతలు

ఆ పార్టీ మండల అధ్యక్షులు పోతల చిన్నమనాయుడు, నాయకులు ఎర్ర అప్పారావు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ, ఈ రాష్ట్ర భవిష్యత్తును తీర్చి దిద్దే సమర్థ నాయకుడు చంద్రబాబు అన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన దౌర్జన్య పాలనకు స్వస్తి పలికారన్నారు.

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, జనసైనికులు భారీగా అయ్యన్న స్వగృహంకు చేరుకొని పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం హర్షణీయమన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాయకులు రేగుబళ్ల శివ, సంతోష్, ఎస్సీ ఎల్ కన్వీనర్ డాక్టర్ కోనా నారాయణరావు, మారిశెట్టి రాజా, గూడెపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే ప్రమాదమే...

-ప్రధాన రహదారికి అడ్డంగా వేలాడుతున్న అడ్డబొడ్డులు

ప్రజాశక్తి-చింతపల్లి :జికె వీధి -సీలేరు ప్రధాన రహదారిలో అడ్డబొడ్డులు ప్రధాన రహదారికి అడ్డంగా వేలాడుతూ ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయి. చింతపల్లి నుండి గూడెం కొత్తవీధి, దారకొండ, సీలేరు మీదుగా ఒడిశా తెలంగాణలతో పాటు అంతర్ రాష్ట్రాలకు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే గూడెం కొత్త వీధి, సీలేరు ప్రధాన రహదారిలో దారకొండ సమీపంలో దారాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఆదివారం మరింత ఎక్కువ సంఖ్యలో భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు దారకొండ దారాలమ్మ అమ్మవారి ఆలయానికి క్యూ కడుతుంటారు. ఎక్కడెక్కడి నుంచో భక్తులు వాహనాల్లో అధిక సంఖ్యలో ఈ ప్రాంతానికి వస్తుంటారు. అటువంటి ఎంతో ప్రాముఖ్యత కలిగిన జికె వీధి - సీలేరు ప్రధాన రహదారిలో అడ్డబొడ్డులు ప్రధాన రహదారికి అడ్డంగా వేలాడుతూ ఉండటంతో ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు ఏ మాత్రం ఆదమరిచినా పెను ప్రమాదం సంభవించే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న అడ్డబొడ్డులు, శిథిలావస్థకు చేరిన వృక్షాలను తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

రహదారికి అడ్డంగా వేలాడుతున్న అడ్డబొడ్డులు

108 వాహనంలో ప్రసవం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని దోసలపాడు అగ్రహారం చెందిన గర్భిణీ దార్ల అప్పలరాజు బుధవారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా 108 వాహనానికి ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే వాహన సిబ్బంది గ్రామానికి చేరుకుని గర్భిణీని తుని ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని రోడ్డు పక్కన నిలుపుదల చేసి డెలివరీ చేశారు. నంతరం తల్లీబిడ్డలను తుని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వాహన సిబ్బంది చంద్రమౌళి, రాము వెల్లడించారు.

శిశువుతో సిబ్బంది

ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యాన్ని కలిగించాయి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యాన్ని కలిగించాయని నర్సీపట్నం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఎన్నికల కౌంటింగ్, ఓటమి అనంతరం బుధవారం ఆయన స్పందించారు. సీఎం జగన్ పాలనలో ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. అయినప్పటికీ ప్రజలు ఎందుకు వ్యతిరేకంగా ఓట్లు వేశారో అర్థం కాలేదన్నారు. ఏదైమైనా ప్రజల తీర్పును గౌరవిస్తామన్నారు. 75వేల ఓట్లు వేసిన ప్రతీ ఒక్కరికి చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పార్టీ నాయకులు ప్రతీ ఒక్కరు కష్టపడి పని చేశారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఎంతో కష్టపడి పని చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

సంచరిస్తున్న కుక్కలు

వీధి కుక్కలతో బెంబేలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఏ రోడ్డులో చూసినా గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల చోద్యం గ్రామంలో వాహనదారులపై ఎగిరి దాడి చేయడంతో భార్యాభర్తలు గాయపడ్డారు. కేడిపేట, పాతకేడిపేట, లింగంపేట, చోద్యం, నాగాపురం, చీడిగుమ్మల తదితర గ్రామాల్లో కుక్కలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

15లోగా హిందీ పరీక్షల ఫీజు చెల్లించాలి

ప్రజాశక్తి-పద్మనాభం : దక్షిణ భారత హిందీ ప్రచార సభ, చెన్నై హిందీ పరీక్షల ఫీజును ఈ నెల 15వ తేదీ లోగా చెల్లించాలని భీమిలి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్ల సూర్య రామకృష్ణారావు తెలిపారు. రూ.10 అపరాధ రుసుముతో ఈ నెల 25వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. హిందీ పరిచయ్, ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్ర భాష, ప్రవేశిక, రాష్ట్ర భాషా విశారద, పూర్వార్థ, ఉత్తరార్థ, రాష్ట్ర బాషా విశారద ఉత్తరార్థ, రాష్ట్ర బాషా ప్రవీణ పూర్వార్థ, రాష్ట్ర భాషా ప్రవీణ ఉత్తరార్థ పరీక్షలు సెప్టెంబర్ రెండవ శని, ఆదివారాల్లో జరుగుతాయని తెలిపారు. పరీక్షలకు సంబంధించి వివరాలకు 8985647419 వాట్సాప్ నెంబర్, 8985897419 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

మాట్లాడుతున్న, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

దౌర్జన్యాలకు పాల్పడిన వారిని వదలను

-మాజీ మంత్రి అయ్యన్న

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: రాష్ట్రంలో వైసీపీ పాలనలో దౌర్జన్యాలకు పాల్పడిన వారిని చంద్రబాబు విడిచిపెట్టినా తాను వదిలే ప్రసక్తే లేదని మాజీ మంత్రి, నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసీపీ పాలనలో దౌర్జన్యాలు, హింసలతో అందరిని ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కొంత మందిని ఇంటికి వెళ్లి చంపేశారని విమర్శించారు.

దానిపై చట్టపరంగా ప్రతీకారం తీర్చుకోవాలన్నారు. తమ కార్యకర్తలపై ఎవరు దౌర్జన్యాలు చేశారో వారందరినీ కటకటలాలకు పంపిస్తామన్నారు. విశాఖలో భూములు దోచేశారని, వారిని విడిచిపెట్టమన్నారు. ఈ నెల 9న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ఆయన వెల్లడించారు.

స్టాపర్లును తొలగిస్తున్న నాయకులు

స్టాపర్లు తొలగించాల్సిందే..

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిరిపురం టైకూన్ జంక్షన్‌లో స్టాపర్లు తొలగించాలని టిడిపి, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. అక్కడ మాజీ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ నిర్మాణాలకు అనుకూలంగా స్టాపర్లు ఏర్పాటు చేశారని కొంతకాలంగా వివాదం చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఆ స్టాపర్లును ఇప్పటికైనా తొలగించాలని నేతలు బుధవారం పట్టుబట్టారు. కొందరు వాటిని స్వయంగా తొలగించడానికి ప్రయత్నించారు. ఈలోపు అక్కడకు పోలీసులు చేరుకున్నారు. ఈ సందర్భంగా మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పోలీసులతో జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ వాగ్వాదానికి దిగారు. టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ కూడా అక్కడకు చేరుకుని స్టాపర్లను తొలగించి యధావిధిగా వాహనాల రాకపోకలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో పోలీసు అధికారులు బారికేడ్లను తెచ్చి ఆ ప్రాంతంలో ఉంచారు. దీనిపై పోలీసాధికారులను వివరణ కోరగా ఏడాదికాలంగా ఇక్కడ సిగ్నల్ లైట్లు వినియోగంలో లేనందున వాటిని పునరుద్ధరించి ఐదు రోజుల్లోగా ఈ మార్గంలో వాహనాల రాకపోకలను యధావిధిగా కొనసాగిస్తామని తెలిపారు.

నేటి నుంచి అందుబాటులోకి బస్‌పాస్ కౌంటర్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం పరిధిలో ఆర్‌టిసి బస్‌పాస్ కౌంటర్లు గురువారం నుంచి యధావిధిగా పనిచేస్తాయని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.అప్పలరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్‌పాస్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ ఆధునికీకరణ నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో బస్‌పాస్ కౌంటర్లు పనిచేయవని ముందుగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే బస్‌పాస్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ ఆధునికీకరణను వాయిదా వేసినందున కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని, వినియోగదారులందరూ గమనించాలని కోరారు.

ఉరుములతో భారీ వర్షం

-పిడుగుపాటుకు ఇల్లు ధ్వంసం- విద్యుత్‌కు అంతరాయం

ఫోటో : 2.రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని బుధవారం ఉదయం ఎండ, సాయంత్రం వర్షంతో భిన్న వాతావరణం చోటు చేసుకుంది. ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ తీవ్రంగా ఉంది. ఎండ దెబ్బకు జనం ఇబ్బందులు పడ్డారు .సాయంత్రం 3 గంటల తర్వాత ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుంది. ఆకాశంలో నల్లటి మేఘాలు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. దీంతో, రోడ్లు జలమయమయ్యాయి. పొలాల్లో వర్షపు నీరు వచ్చి చేరింది. వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఉదయం ఎండ తీవ్రతకు ఇబ్బంది పడ్డ జనం సాయంత్రం వర్షం పడడంతో ఉపశమనం పొందారు. వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది .

మాడుగుల: మాడుగులలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ వేడిమి అధిక స్థాయిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలిగింది.

చినుకు పడితే చిత్తడే..

కోటవురట్ల: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో చినుకు రాలితే చాలు చిత్తడి చిత్తడి గా దర్శనమిస్తుంది. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో కార్యాలయాలకు వచ్చి వెళ్లేవాళ్లు ఎక్కడ జారి పడిపోతామోనని ఆందోళన చెందుతున్నారు. కార్యాలయంలోకి నీరు ప్రవేశించకుండా ఇటీవల కాంక్రీట్‌తో గట్టు ఏర్పాటు చేశారు. దీంతో నీరు రోడ్డుపై మరింత నిలవ ఉండిపోవడంతో ఆ నీటిని మండల పరిషత్తు కార్యాలయం నుంచి మళ్ళించారు.కార్యాలయ పరిసర ప్రాంతాలలో నిర్మాణాలకు అనాలోచితంగా పంచాయతీ అప్రూవల్స్ ఇవ్వడంతో వర్షపు నీరు ప్రవహించేందుకు దారి లేకుండా పోయింది.ఫోటో ం వర్షం పడుతున్న దశ్యం

వర్షంతో చల్లబడ్డ వాతావరణం

ప్రజాశక్తి-కశింకోట

వర్షం కారణంగా కశింకోట మండలం వాతావరణం చల్లబడింది. మండలంలోని బుధవారం ఉదయం నుంచి ఎండవేడి, ఉక్కపోత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సాయంత్రం సమయానికి వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈ వర్షం దుక్కులు చేయడానికి, కూరగాయలు పంటలకు ఉపయోగంగా ఉంటుందని రైతులు అంటున్నారు. ఈదురుగాలులు వీయడంతో కొద్దిపాటి మామిడి కాయలు నేలరాలాయి.

బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామంలో బుధవారం మధ్యాహ్నం నుండి వర్షం కురిసింది. చిరుజల్లుల కారణంగా వాతావరణం చల్లబడింది. మండలంలోని రైతులు చెరకుపంట, పెసర, మినుములు తదితర పంటలు వేసి ఉన్నారు. వర్షపు చినుకులు వలన పంటలకు ఉపయోగంగా ఉంటుందని రైతులు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం వీచిన ఈదురుగాలులకు అంబేద్కర్ విగ్రహం వద్ద, మద్యంషాపు వద్ద రెండు కొబ్బరి చెట్లు పడి విద్యుత్తు తీగలు తెగిపోయాయి. దీంతో తిమ్మరాజుపేట నుంచి పెదపాడు వెళ్లే విద్యుత్తు లైను దెబ్బతింది. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండలంలోని పలు గ్రామాల్లో గాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షం కారణంగా వాతావరణం చల్లబడింది.

నక్కపల్లిలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

కోటవురట్లలో మండల పరిషత్ కార్యాలయం వద్ద చేరిన వర్షపు నీరు

ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు

పిడుగుపాటుకు ఇల్లు ధ్వంసం

రావికమతం: మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పిడుగుపాటుకు గుమ్మాలపాడులో శ్లాబ్ కూలి ఇల్లు ధ్వంసమైంది. గ్రామానికి చెందిన కలగా రామచంద్రరావుకు చెందిన ఇంటిపై ఒక్క సారిగా పిడుగు పడడంతో శ్లాబ్ కూలింది. గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.పిడుగు పడిన సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

మన్యంలో కుండపోత వాన

ప్రజాశక్తి - అరకులోయ

అరకులోయ పరిసర ప్రాంతంలో బుధవారం భారీ కుండపోత వర్షం కురిసింది. ఈదురుగాలతో కూడిన ఉరుములు మెరుపులు పిడుగులతో కూడిన వర్షం కురవడంతో ఈ ప్రాంతం వాసులు ఒకసారిగా బెంబేలెత్తిపోయారు. పిడుగుల శబ్దానికి స్థానికులు తీవ్ర ఆందోళన గురయ్యారు. ఏకదటిగా రోజంతా కుండపోత వర్షం కురవడంతో అరకులోయలోని రహదారులన్నీ వాట్సాప్ నీటితో నిండాయి. దీంతో వాన చోదకులు పాఠశాలలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత కుండపోత వర్షం కురవడం ఇదే తొలిసారి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి అరకులోయ ప్రాంతమంతా ఒకసారిగా చల్లబడింది. దీంతో ఎండ వేడిమితో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఈ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగింది. కుండపోత వర్షం కురవడంతో గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఫోటో రైట్ అప్:

అరకులోయలో కురుస్తున్న వర్షం

పిడుగుపాటుకు మేకల మృతి:

అనంతగిరిమండలంలోని బుధవారం ఈదురు గాలులు మెరుపులతో కూడిన భారీ కుండపోతవాన కురిసింది మధ్యాహ్నం నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏకధాటిగా కురిసిన వర్షం కారణంగా కొండిబ పంచాయతీ పరిధి తోక వలస గ్రామానికి చెందిన కిల్లో. బాలరాజు ఆరు మేకలు పిడుగుపాటుకు గురై మతవత చెందాయి మేత కోసం గ్రామానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం వద్ద పశువు కాపరిలు పశువు, మేకలు, మేపుతున్న క్రమంలో ఒక్కసారిగా ఆకాశమంత పై మేఘ వత్తమై వర్షం కురవడంతో మేకలు ఓ చెట్టు కింద గుంపుగా చేరాయి ఆ సమయంలో పిడుగు పడడంతో ఆరు మేకలు మతి చెందాయి కొంత దూరంలో 3 గురు పశువు కాపరిలు ఉండడంతో పెను ప్రమాదం తప్పింది దీనితో వారు ఊపిరి తెలుసుకున్నారు పిడుగుపాటుకు మతి చెందిన మేకలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతు కోరాడు అలాగే గత నాలుగు రోజులుగా వర్షం కురుస్తుండడంతో మన్యమంతా చల్లబడింది ఉక్క పోతతో అల్లాడుతున్న మండల వాసులు ఉపశనం పొందారు.

పిడుగుపాటుకు మృతి చెందిన మేకలు